ఈవీఎం స్ట్రాంగ్‌రూంల తనిఖీ

స్ట్రాంగ్‌రూంలను పరిశీలిస్తున్న సీపీ విష్ణు ఎస్ వారియర్

మధిరరూరల్, నవంబర్ 15: మండల పరిధిలోని ఖాజీపురం గ్రామ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్‌రూంను పోలీస్ కమిషనర్ విష్ణుఎస్‌వారియర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్‌రూం ద్వారా సీల్, తాళాలను పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈవీఎం స్ట్రాంగ్‌రూం వద్ద 24 గంటల భద్రత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సబ్‌డివిజన్ ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు విధిగా స్ట్రాంగ్‌రూంను సందర్శించి భద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ డిపాజిట్ సేవాసదనానికి విరాళం

మధిర, నవంబర్ 15: మధిర అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు దొంతుమళ్ల కిశోర్‌కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ దాఖలు చేసేందుకు డిపాజిట్ కింద రూ.5 వేలు ఆయన చెల్లించారు. బుధవారం నామినేషన్ ఉప సంహరణ గడువు ఉండడంతో ఆయన తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోగా డిపాజిట్ నగదును సేవాసదనం నిర్వాహకులకు వితరగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మానవత్వం చాటుకొని మానసిక వికలాంగుల పిల్లల కోసం దాతృత్వం చాటుకున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

మధిర అసెంబ్లీ బరిలో 15 మంది అభ్యర్థులు

మధిర, నవంబర్ 15: మధిర అసెంబ్లీ స్థానానికి 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు మధిర అసెంబ్లీ ఎన్నికల అధికారి జీ.గణేశ్ తెలిపారు. బుధవారం నామినేషన్లు ఉపసంహరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 17 మంది అభ్యర్థుల నామినేషన్లను పరిగణలోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నివేదికను ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నట్లు వివరించారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

చింతకాని, నవంబర్ 15 : మండల పరిధిలో నాగిలిగొండ, రామకృష్ణాపురం, నేరడ, కోమట్లగూడెం తదితర గ్రామాల్లో బుధవారం పోలీసులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. మధిర నియోజకవర్గం, వైరా డివిజన్ పోలీసు వారి ఆధ్వర్యంలోని కేంద్ర బలగాలు ఆయా గ్రామాల్లోని వీధుల్లో కవాతు నిర్వహించాయి. కార్యక్రమంలో మధిర నోడల్ అధికారి రవికుమార్, సీఐ జాటోత్ వసంత్‌కుమార్, లెఫ్టినెంట్ కమాండెంట్ రాఘవన్, ఎస్సై రాజేందర్, 100 మంది ఐటీబీపీ పారా మిలిటరీ కేంద్ర బలగాలు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో కవాతు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్

మధిర : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, బోనకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

మధిర, నవంబర్ 15: మధిర, జిలుగుమాడు గ్రామాల్లో కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి లింగాల కమల్‌రాజుకు ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టోలో ఉన్నటువంటి హామీలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, కొఠారి రాఘవరావు, శీలం వెంకటరెడ్డి, ధరావత్ మాధవి, యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, ముత్తారపు ప్యారీ, మధిర అభ్యర్థి కుమార్తె అభిజ్ఞ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనకల్లు, నవంబర్ 15: మండలంలోని ముష్టికుంట్ల, రావినూతల, బోనకల్లు, నారాయణపురం, చొప్పకట్లపాలెం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, వేమూరి ప్రసాద్, బానోత్ కొండ, చావా వెంకటేశ్వరరావు, కొమ్మినేని ఉపేందర్, ముడావత్ సైదా, కాకాని శ్రీనివాసరావు, సూర్యదేవర సుధాకర్, కొనకంచి నాగరాజు, తన్నీరు పుల్లారావు, వడ్డే నరేశ్, తన్నీరు కిశోర్, మందా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 15 : మండల పరిధిలో రామకృష్ణాపురం, బస్వాపురం, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, నాగులవంచ, తిర్లాపురం, జగన్నాథపురం, పండిళ్లపల్లి, కొదుమూరు తదితర గ్రామాల్లో మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకాని : జగన్నాథపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కోపూరి రాధాకృష్ణ

చింతకాని : బస్వాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వెంకట్రామారావు,నాయకులు,

నాగులవంచలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్ 15: మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, రామకోటయ్య, బాలరాఘవరెడ్డి, సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, ముల్పూరి శ్రీనివాసరావు, అప్పారావు, శిరీష, సుజాత, చిట్టిబాబు, విజయ్‌బాబు, రవి, భాస్కర్, సుధీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంజరలో నాయకుల ప్రచారం

నేడు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్ 15: బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గురువారం మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొత్తగోపవరం, బీమవరం, అయ్యవారిగూడెం, లక్ష్మీపురం, రాజులదేవరపాడు, మామునూరు, చొప్పకట్లపాలెం, బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డిపాలెంలో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మండలంలో మహిళా ఓటర్లే అధికం

బోనకల్లు, నవంబర్ 15: బోనకల్లు మండలంలోని 22 గ్రామాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మండలంలో 17,483 మంది పురుష ఓటర్లు ఉంటే 18,351 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరితో పాటు ఇతరులు ఒకరు ఉన్నారు. ముష్టికుంట్లలో 3573, రావినూతలలో 3642, బోనకల్లులో 3701, చొప్పకట్లపాలెంలో 1652, చిరునోములలో 2022, గార్లపాడులో 531, రామాపురంలో 854, గోవిందాపురం-ఎల్‌లో 2188, లక్ష్మీపురంలో 928, తూటికుంట్లలో 1631, సీతానాగారంలో 512, పెద్దబీరవల్లిలో 1409, జానకీపురంలో 1018, చిన్నబీరవల్లిలో 1168, నారాయణపురంలో 1231, ఆళ్లపాడులో 1668, గోవిందాపురం-ఎలో 544, మోటమర్రిలో 2303, రాయన్నపేటలో 1180, కలకోటలో 1827, బ్రాహ్మణపల్లిలో 1423, రాపలెల్లో 830 మందిని మహిళా ఓటర్లుగా గుర్తించారు.

బాలోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

మధిరరూరల్, నవంబర్ 15: రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా మధిరలో జరిగిన రెండు రాష్ట్రస్థాయిల బాలోత్సవ్‌లో పలుపాఠశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. మాటూరు హైస్కూల్‌లో విద్యార్థులు సీనియర్ డ్యాన్స్, సీనియర్ ఏకాపాత్రాభినయం విభాగంలో తృతీయస్థానం, సోలో నృత్యం, నీతిపద్యాలు సీనియర్ విభాగం నుంచి ప్రోత్సాహక బహుమతులు సాధించారు. వీరిని పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు, హెచ్ఎం దీవి సాయికృష్ణ మాచార్యులు, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. ఆత్మూరు గ్రామసమీపంలోని శ్రీనిధి విద్యార్థులు బాలోత్సవ్‌లో నీ సత్తా చాటుకో సీనియర్స్, జూనియర్స్, ఏకపాతాభియనయం సీనియర్స్, జూనియర్స్ విచిత్ర వేషాల తదితర అంశాలల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల బాధ్యులు బీ.అంజన్‌బాబు, చందు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో శ్రీనిధి పాఠశాల కరస్పాండెంట్

గెలుపొందిన బహుమతులతో మాటూరు హైస్కూల్ విద్యార్థులు